ఆంధ్రజ్యోతి

**Date 7th August, 2024 page No: 07**

# ఇన్‌కాయిస్‌లో ఘనంగా నేషనల్ స్పేస్ డే

**నిజాంపేట్, ఆగస్టు 6 (ఆంధ్రజ్యోతి):** నేషనల్ స్పేస్ డే సందర్భంగా నిజాంపేట్ ఇన్‌కాయిస్ సెంటర్‌లో మంగళవారం ఇన్‌కాయిస్, ఎంఓఈఎస్ సంయుక్తంగా ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఎస్, ఇస్రో సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో నీసా మాజీ డైరెక్టర్ డాక్టర్ శైలేష్‌నాయక్, ఎంఓఈఎస్ సెక్రటరీ డాక్టర్ ఎం.రవిచంద్రన్‌లు కీనోట్‌ను వెల్లడించారు. ఈ సందర్భంగా శైలేష్‌నాయక్ మాట్లాడుతూ ఆకాశం, సముద్రాలలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గుర్తించడంలో ఇన్‌కాయిస్, ఇస్రో పాత్ర ఎంతో ఉన్నతమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. 15 పాఠశాలల విద్యార్థులు ఈపోటీలో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ డాక్టర్ టి.శ్రీనివాస్‌కుమార్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ హర్షకెగుప్తా పాల్గొన్నారు.



సదస్సును ప్రారంభిస్తున్న డాక్టర్ రవిచంద్రన్